# దూరవిద్యా కేంద్రం

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం :: నాగార్జున నగర్ - 522 510

www.anucde.info

## U.G. CALENDER YEAR 2019 ఫీజుల షెడ్యూల్

(అన్ని రకాల ఫీజులు ఆన్‌లైన్‌లో మాత్రమే చెల్లించవలెను)

ప్రియమైన విద్యార్థి,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రములోని విద్యార్థులు 5-12-2019 నుండి ప్రారంభమగు మొదటి/రెండవ మరియు మూడవ సంవత్సరపు పరీక్షఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించుటకు షెడ్యూలు:

**రెగ్యులర్ విద్యార్థులకు:**

మొదటి/రెండవ మరియు మూడవ సంవత్సర ట్యూషన్ ఫీజు బకాయి చెల్లించుటకు అపరాధ రుసుము లేకుండా : **30-10-2019**

మొదటి/రెండవ మరియు మూడవ సంవత్సర ట్యూషన్ ఫీజు బకాయి చెల్లించుటకు రూ.100/-ల అపరాధ రుసుముతో : **05-11-2019**

మొదటి/రెండవ మరియు మూడవ సంవత్సర ట్యూషన్ ఫీజు బకాయి చెల్లించుటకు రూ.500/-ల అపరాధ రుసుముతో : **11-11-2019**

**సప్లిమెంటరీ విద్యార్థులకు:**

సప్లిమెంటరీ/బెటర్‌మెంట్ వ్రాయగోరు/అర్హత కలిగిన విద్యార్థులు మాత్రమే పరీక్ష దరఖాస్తు పూరిచేసి చలాన్/డిడితో సహా దూర విద్యాకేంద్రంలో అందజేయవలసి వుంటుంది.

అపరాధ రుసుములేకుండా ఆఖరుతేది : **30-10-2019**

రూ.100/- అపరాధ రుసుముతో చెల్లించుటకు ఆఖరుతేది : **05-11-2019**

రూ.500/-అపరాధ రుసుముతో చెల్లించుటకు ఆఖరుతేది : **11-11-2019**

కోర్సు వారీగా పరీక్ష ఫీజు వివరాలు ఈ క్రింది పట్టికలో పొందపరచబడినవి.

| COURSE | SINGLE PAPER | TWO PAPERS | THREE PAPERS | FOUR AND ABOVE/ WHOLE PAPERS | LAB/PRACTICAL PER EACH |
|---|---|---|---|---|---|
| **B.A./B.Com/B.Sc.** | | | | | |
| First Year | 455 | 575 | 750 | 900 | 500 |
| Second Year | 455 | 680 | 750 | 900 | 500 |
| Third Year | 455 | 750 | 750 | 1000 | 500 |
| **B.B.M/B.B.A.** | | | | | |
| First Year | 455 | 575 | 750 | 950 | --- |
| Second Year | 455 | 575 | 750 | 950 | --- |
| Third Year | 455 | 750 | 750 | 1000 | --- |
| **B.H.M.** | | | | | |
| First Year | 625 | 775 | 900 | 1200 | 600 |
| Second Year | 625 | 900 | 1050 | 1350 | 600 |
| Third Year | 625 | 980 | 1200 | 1350 | 600 |
| Internal Assessment/Assignment Fee for each paper : Rs 100 | | | | | |
| Project work for B.Sc. IT/Viva-voce for B.B.M : Rs 750 | | | | | |

సప్లిమెంటరీ/బెటర్‌మెంట్ ఫీజులు చెల్లించిన తరువాత విద్యార్థులు యూనివర్సిటికి ఎటువంటి అప్లికేషను పెట్టనవసరంలేదు.

**<u>U.G.</u> కోర్సులకు బెటర్‌మెంట్‌కు సంబంధించిన నియమములు:**

1. మూడు సం॥లలో పై U.G. కోర్సులు చదివి పాస్ అయిన విద్యార్థులు మాత్రమే బెటర్‌మెంట్ ఎగ్జామ్స్ వ్రాయుటకు అర్హులు. మూడవ సం॥లలో మొదటి లేక రెండవ సం॥ పేపర్లు ఏమైనా బాక్‌లాగ్ ఉంటే అవి కూడా మూడవ సం॥లోనే పాస్ అయితేనే అర్హులు (అంటే జాయిన్ అయిన దగ్గర నుండి మూడు సంవత్సరయులలోపె పాస్ కావాలి) అట్టి వారికి మాత్రమే మరియొక రెండు సం॥లు ఈ సౌకర్యము కలదు.

2. బెటర్‌మెంట్ వ్రాయు విద్యార్థులు ఏ సంవత్సరం పరీక్షలు వ్రాయదలచుకున్నారో ఆ సంవత్సరమునకు బెటర్‌మెంట్ ఫీజు రూ.1,000/- మరియు పరీక్ష ఫీజు కలిపి చెల్లించవలెను.

**ఈ పరీక్షలకు సంబంధించిన క్రింది విషయాలను గమనించగలరు:**

1. పరీక్షా కేంద్రాల కేటాయింపు తుది నిర్ణయం యూనివర్సిటీకి మాత్రమే కలదు. ప్రత్యేక పరిస్థితులలో గతంలోని పరీక్షా కేంద్రాలను మార్చడానికి నూతన కేంద్రాలను ఏర్పాటు చేయడానికి యూనివర్సిటీకి అధికారం కలదు. కొన్ని ప్రాంతాలలోని పరీక్షా కేంద్రాలను తొలగించి వేరొక ప్రాంతంలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయు అధికారం యూనివర్సిటీకి కలదు.
2. ఏదేని కోర్సులో ప్రవేశం పొంది అది పూర్తిచేయుటకు యిచ్చినటువంటి గరిష్ఠ కాలపరిమితి ముగిసినప్పటికీ కోర్సు పూర్తిచేయలేనివారు మిగిలిన (బ్యాక్‌లాగ్) పేపర్లని పూర్తిచేయుటకు రీరిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించి పరీక్షలకు హాజరు కావచ్చును.
3. ఏదైనా ఊరిలో అధ్యయన కేంద్రము మాత్రము ఉండి పరీక్షా కేంద్రం లేనపుడు అతిచేరువలోనున్న పరీక్షా కేంద్రము మాత్రమే కేటాయించబడును.
4. ఒక పరీక్షా కేంద్రంలో ఒక పరీక్ష, ఇంకొక పరీక్షా కేంద్రములో మరియొక పరీక్ష వ్రాయుటకు అనుమతించబడదు. అలా వ్రాసిన పరీక్షా ఫలితాలు ఇవ్వబడవు.
5. విద్యార్థులు పరీక్ష ఫీజు చివరి తేది లోపుగా ఆన్‌లైన్‌లో మాత్రమే ఫీజులు చెల్లించాలి. చివరి తేది దాటిన తరువాత ఫీజు ఆమోదించబడదు.
6. తప్పనిసరి పరిస్థితులలో పరీక్షా కేంద్రం మార్చుకోదలచినవారు సంబంధిత ఆధార పత్రాలతో పరీక్ష తేదీకి 30 రోజుల ముందుగా రూ.1000/- చెల్లించి అభ్యర్థన పత్రం డిప్యూటి రిజిస్ట్రారు, U.G. పరీక్షల అధికారి, దూరవిద్యాకేంద్రము వారికి వ్రాసి అనుమతి పొందిన తరువాత మాత్రమే పరీక్షా కేంద్రమును మార్చుకోవటానికి అవకాశం ఉంది.
7. అన్ని రకాల బకాయిలో (ట్యూషన్ ఫీజు మరియు పరీక్ష ఫీజు) చెల్లించినవారు మాత్రమే పరీక్షలకు అనుమతించబడతారు.
8. విద్యార్థులు టైంటేబుల్‌ను, హాల్‌టికెట్లను **www.anucde.info** నుండి తీసుకొనవలెను. సంబంధిత సమాచారం కొరకు దూరవిద్యా కేంద్రంతోని 2343208, 2346222 ఫోన్ నెంబర్లను సంప్రదించండి.
9. అభ్యర్థుల ఐడి కార్డ్స్ వివరాలు **www.anucde.info**లో యివ్వడమైనది. అవి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
10. అసైన్‌మెంట్లకు సంబంధించిన నియమాలు: డిసెంబర్ 2019 లో జరుగు వార్షిక పరీక్షలు వ్రాయు విద్యార్థులు, జవాబులను సొంత దస్తూరితో వ్రాయవలెను. టైప్ లేదా డి.టి.పి. చేసిన వాటిని అంగీకరించరు. ఒక్కొక్క పేపరులోని రెండు అసైన్‌మెంట్లను ఒక్క పుస్తకంగా కుట్టాలి. అన్ని పేపర్లు కలిసి ఒక పుస్తకంగా కుట్టరాదు. అసైన్‌మెంట్ల కవర్ పేజిపైన విద్యార్థిపేరు, ఎన్‌రోల్‌మెంటు నెంబరు, కోర్సు పేరు, పేపరు, అసైన్‌మెంట్ I/II వివరాలు తప్పనిసరిగా వ్రాయాలి.
11. 1-12-2019 తేదిలోగా పూర్తిచేసిన అసైన్‌మెంట్లను Principal of Concerned study centre అడ్రస్‌కు పోస్టు ద్వారాగాని, స్వయంగాని అందజేయాలి. సప్లిమెంటరీ విద్యార్థులు నిర్ణీతమైన ఫీజును చెల్లించాలి. ప్రాక్టికల్స్ study centreలోనే నిర్వహిస్తారు.
12. సప్లిమెంటరీ పరీక్షల ద్వారా ప్రాక్టికల్ పరీక్షలు వ్రాయగోరు అభ్యర్థులు తమ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించవలెను. ఆన్‌లైన్‌లో ఫీజు కట్టాలి.
13. అడ్మిషన్ ఫీజులు, పరీక్ష ఫీజులు బకాయిలు ఉన్నచో, మరియు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, పెండింగ్ వున్నచో, విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినప్పటికీ వారికి Provisional Certificates పంపబడవు.

గమనిక: మే, 2019 పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాల ప్రకటనకు, 5-12-2019 నుండి ప్రారంభమగు పరీక్షలకు ఎటువంటి సంబంధంలేదు.

డైరెక్టర్